# కొత్త బడ్జెట్ ప్రభుత్వ అంకెల గారడీ

సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,2 ఫిబ్రవరి 2025




**– కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫసిఉల్లా బేగ్**

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బడ్జెట్ అంకెల గారడీ చేస్తూ కొత్త సీసాలో పాత సారా మాదిరిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని కొవ్వూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫసిఉల్లా బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు మొండి చేయి చూపిందన్నారు. ఢిల్లీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని దేశంలోనే టాక్స్ ప్లేయర్లకు ఊరట కల్పించిందన్నారు . ఈనెల 5వ ఢిల్లీ ఎన్నికలు జరగనున్న సమయంలో ఒకటవ తేదీ బడ్జెట్ ప్రవేశ పెట్టడంలోని ఆంతర్యం ఏంటి అని ప్రశ్నించారు. ఇది ఢిల్లీ,బీహార్ ఎన్నికల ముందస్తు బడ్జెట్ అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45 మీటర్ల నుండి 41.15 మీటర్లకు కుదించడం సమంజసం కాదన్నారు.

ఈ చర్యతో బహుళార్ధ సాధక ప్రాజెక్టు కాస్త చిన్నపాటి నీటి నిలువుదల రిజర్వాయర్ లాగా మారే అవకాశం ఉందన్నారు.పోలవరం ప్రాజెక్టును మరో ఎత్తిపోతల పథకం కింద తయారు చేసేందుకు బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. కేవలం 5000 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందని ఆయన ప్రశ్నించారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఇంత అన్యాయం చేస్తూ ఉంటే తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ఏమిటి అన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి కేంద్రాన్ని ప్రశ్నించాలని అన్నారు.

# గిరిజన ప్రాంతంలో సేవలందించడం అదృష్టమే!

**– పదవీ విరమణ సభలో మొబైల్ మేజిస్ట్రేట్ జాన్ రాజ్**

**రంపచోడవరం,మేజర్న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు మంచి సేవలు అందిస్తే ప్రజల్లో ఏ ఉద్యోగి కైనా మంచి గుర్తింపు ఉంటుందని రంపచోడవరం మొబైల్ కోర్టు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ఇ.జాన్ రాజ్ పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన సబ్ డివిజనల్ మొబైల్ మెజిస్ట్రేట్ జాన్ రాజ్ పదవీ విరమణ వీడ్కోలు సభ స్థానిక ఆర్క రిసార్ట్‌లో జరిగింది. స్థానిక ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మొబైల్ మెజిస్ట్రేట్ సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు కోలా సత్యప్రసాద్, ఎం.వి.ఆర్ ప్రకాష్,ఎఆర్ భగవాన్,చుక్కా సంతోష్ కుమార్, యం.బాల సత్యనారాయణ, జిలానీ, కొమ్మిశెట్టి బాలకృష్ణ , భజన వెంకటేశ్వర్లు, శివరంజని ఆధ్వర్యంలో పదవీ విరమణ చేసిన మొబైల్ మెజిస్ట్రేట్ జాన్ రాజ్ దంపతులను గజ మాల, సాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన మొబైల్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ జాన్ రాజ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనులకు వివిధ కేడర్లో పనిచేయడం తనకు ఆ భగవంతుడు ఇచ్చిన అవకాశమన్నారు. తాను 1986 సంవత్సరంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా కామవరపు కోట వెస్ట్ గోదావరిలో టైపిస్ట్‌గా పని ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ హోదాలో వెస్ట్ గోదావరిలో అన్ని రెవెన్యూ డివిజన్లోపనిచేయడం జరిగిందన్నారు.అదేవిధంగా తహశీల్దార్ గా కాల్దారి, ఉంద్రాజవరం, ఉంగుటూరు,భీమడోలు, అంబాజీపేట,





ముదినేపల్లి మండలాలలో తాసిల్దారుగా 12 సంవత్సరాలు పనిచేసిన అనంతరం 2023 ఫిబ్రవరి నెలలో రంపచోడవరం మొబైల్ కోర్ట్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ రావడం ఇప్పటివరకు పనిచేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ డిప్యూటీ కార్యాలయ ఇన్చార్జిగా అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలు మేరకు పనిచేయడం జరిగిందని ఆయన తెలిపారు. తాను పనిచేసిన అన్ని కార్యాలయాలలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి నివేదికలు అవసరం ఉన్నప్పుడు తయారుచేసి తన ఉద్యోగ బాధ్యతలకు తోడు నీడగా ఉండి నడిపించిన అధికారులకు, సిబ్బందికి తన జీవితంలో మర్చిపోనని అన్నారు.రంపచోడవరం గిరిజన ప్రాంతంలో గిరిజనులకు వివిధ రకాల సేవలు అందించుటకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్‌కి, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన బార్ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అదేవిధంగా రెవిన్యూ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఐటీడీఏ ఎంపీఓ జనరల్ డి.ఎన్.వి. రమణ, పిహెచ్ఓ కె.చిట్టిబాబు,గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం డిప్యూటీ తాసిల్దారులు వీరవత్తుల రవీంద్ర బాబు, కె.విశ్వనాథ్, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయ సూపర్డెంట్ బి.కిషోర్, సీనియర్ అసిస్టెంట్లు జైవిల్టన్ బాబు, వీరబ్రహ్మం, శేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ఆశాజనకం

**– కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ, మేజర్న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు ఆశాజనకంగా ఉందని కాకినాడ ఎంపీ తంగెళ్ల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 12 లక్షల పరిమితి వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. దీనివల్ల మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. అలాగే పోలవరం నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించడంతోపాటు, విశాఖ ఉక్కు, విశాఖ పోర్టులకు నిధులు కేటాయించడంతోపాటు, రైతుల ప్రయోజనాల కోసం బడ్జెట్లో పెద్దపీట వేయడం శుభ పరిణామమన్నారు. అలాగే కూటమి ఎంపీల విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్‌లో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో బడ్జెట్లో కేటాయించిన నిధులకు అదనంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరుకు కూటమి ఎంపీలు ఐక్యంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తామని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# శనివారం ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం,మేజర్న్యూస్ :** కాకినాడ జిల్లాఅన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామివారి సన్నిధానంలో శనివారం కావడంతోఘనంగా ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకాలపుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ భక్తుల నామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయంచుట్టూప్రదక్షిణ గావించారు. ఈప్రాకారసేవా కార్యక్రమంలో దేవస్థానం ఈవో వీర్లసుబ్బారావు దంపతులు, ఏఈఓ కొండలరావు, పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, ఐ.వి.రామారావు,సూపర్డెంట్లు సుబ్రహ్మణ్యం, సతీష్, గణపతి, ఆలయ అర్చకులు మరియు దేవస్థానం సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిసి కోడ్ అమలుపై సమీక్ష



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎంసిసి కోడ్ అమలులో ఉన్నందున పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి శనివారం తహశీల్దార్ కార్యాలయంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఎంసిసి కోడ్‌పై రాజకీయ పార్టీ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, సిపిఎం జిల్లా నాయకులు నీలపాల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతి కూటమి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**– ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**



**కొవ్వూరు,మేజర్న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిని గెలిపించుకోవడంలో ప్రతి కూటమి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కొవ్వూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులను ఆత్మీయంగా కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీని కల్పించారని కానీ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించడంలో కూటమి ప్రభుత్వానికి శాసన సభ్యుల ఆధిక్యం తో పాటు, శాసన మండలి లో సభ్యుల ఆధిక్యం అవసరమని తెలిపారు.

కూటమి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికలలో చురుకుగా పనిచేయాలని మొదటి ప్రాధాన్యత ఓటు పేరా భక్తుల రాజశేఖర్ కు వేయాలని ఓటర్లను అభ్యర్థించాలని అన్నారు. కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ టీవీ,రామారావు, జనసేన నాయకులు గాయత్రి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కళాధర్ చక్రవర్తి, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు తదితర ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యకు ఎంఎస్ఎన్ ప్రాధాన్యం




**– డైరెక్టర్ శ్రీవిజయ్**

**– ఘనంగా రజతోత్సవ వేడుకల నిర్వహణకు సన్నాహాలు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** నెహ్రూ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో స్థాపించబడిన ఎంఎస్ నారాయణ జూనియర్ కళాశాల ప్రారంభమై 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నామని డైరెక్టర్ ముతుకుమిల్లి శ్రీవిజయ్ తెలిపారు. శనివారం ఎంఎస్ నారాయణ కళాశాల ప్రాంగణంలో సిల్వర్ జూబ్లీ వేడుకల వివరాలను విజయ్ తెలిపారు.ఎంఎస్ నారాయణ జూనియర్ కాలేజ్ ప్రారంభమై 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 3గంటల నుండి స్థానిక వివేకానంద పార్క్ ఆవరణలోని రాగిరెడ్డి కళాక్షేత్రంలో రజతోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు సంస్థ కరస్పాండెంట్ ఎం.లక్ష్మీతులసి తెలిపారు. ఈ రజతోత్సవ వేడుకల సందర్భంగా కాకినాడలో ఉన్నటువంటి 11 నుండి 20 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నామని శ్రీవిజయ్ తెలిపారు.ఈ పోటీలలో కాకినాడ నుండి ఏ పాఠశాల లేదా కళాశాల నుండైనా విద్యార్థులు, తల్లిదండ్రులు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా పాల్గొనవచ్చున్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులను మూడు విభాగాలుగా విడదీస్తామని మరియు పోటీలలో పాల్గొనే తల్లిదండ్రులను జంటగా లేదా సింగల్ కేటగిరీస్‌గా విభజించి పోటీలు నిర్వహిస్తామని, ఇప్పటికే వందమందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జె.ఎన్.టి.యు.కె. వైస్ ఛాన్సలర్ కె.వి.ఎస్.జి. మురళీకృష్ణతోపాటు నగరంలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరవుతారని శ్రీవిజయ్ తెలియజేశారు.

## జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి



**కాకినాడ,మేజర్న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) ఎన్ఎస్ఎస్ విద్యార్థి జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.యువతలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు, జాతీయ సమైక్యతా భావాలను పెంపొంది ంచడానికి, విద్యార్థులు ఇతర ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వ యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ విభాగంలో ఉన్న జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత శిబిరాలను నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఈనెల 3 నుండి 9 వరకు నరసాపురం వైఎన్ కాలేజ్‌లో 7రోజుల పాటు జాతీయ సమైక్యతా శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈశిబిరంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ నుండి ఎనిమిది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. భాష, సాంస్కృతిక అంశాలలో ప్రతిభ కనపరిచిన ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న కోట స్వామి ఈ శిబిరానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ శిబిరంలో రిసోర్స్ పర్సన్స్ చెప్పిన అంశాలను శ్రద్ధగా విని ఆకలింపు చేసుకోవాలని అన్నారు.ఈవిధమైన కార్యక్రమాల వలన భావ వినిమయం తోపాటు, జాతీయ భావాలను పెంపొందించు కోవచ్చునని, శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యాన్ని గ్రహించి తద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు మాట్లాడుతూ తమ విద్యార్థిని జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక చేసిన నన్నయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు

.జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థిని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇంచార్జి ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ మరియు అధ్యాపకులు అభినందించారు.

# రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం

**– కేంద్ర బడ్జెట్ రైతులకు ప్రాధాన్యత –ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ముఖ్యంగా రైతులకు అండగా నిలుస్తుందని మరో మారు నిరూపమైందని, నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రకటించిన అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజలందరికీ మంచి ఫలాలను అందించే విధంగా ఉందని, ఈ బడ్జెట్ ప్రజారంజకమైన బడ్జెట్ అని అన్నారు.ముఖ్యంగా రైతులకు అత్యంత ప్రయోజనం చేకూర్చేలా ఈ బడ్జెట్ ఉందని, గత పది సంవత్సరాలుగా దేశంలో అమలు చేస్తున్న సంస్కరణల పలితం ఈరోజు కనబడుతుందని అన్నారు. సామాన్యులకు ఇన్ కం టాక్స్ లో అనేక రాయితీలివ్వడం, పప్పు ధాన్యాలను ప్రమోట్ చేయడం కోసం స్వయం సమృద్ధి పథకం ప్రవేశ పెట్టడం, పళ్ళు కూరగాయలను పండించేవారికి పెసిలిటీస్ కల్పించడం, ప్రత్తికి జాతీయమిషన్ ని ఏర్పాటు చేయడం తద్వారా రైతులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు.

అట్లే కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని మూడు లక్షల నుండి ఐదు లక్షలకు పెంచడం ద్వారా 7.7 కోట్ల మంది రైతులకు లబ్దిని కలిగించిందని, ఆంధ్రప్రదేశ్ రైతులకు ఇప్పటికే బడ్జెట్ సంబంధం లేకుండా 3 లక్షల కోట్లు రూపాయిలు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఆ విషయమై ఈరోజు బడ్జెట్ లో రెగ్యులరైజ్ చేయడం జరిగిందని అన్నారు. గడచిన ఏడునెలలుగా కేంద్రప్రభుత్వం ఏపికి చేకూర్చుతున్న ప్రయోజనాలను బడ్జెట్‌లో పొందుపరచడం ద్వారా దానికి స్వయంప్రతిపత్తి కల్పించడం జరిగిందని ప్రజారంజక బడ్జెట్ ని అందించిన కేంద్రప్రభుత్వానికి, ప్రధానమంత్రి మోడి వారికి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.

# పారిశుధ్య పనుల పరిశీలన

**– యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ తనిఖీ**

**– కాకినాడ నగరంలో కమిషనర్ భావన విస్తృత పర్యటన**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తూ.. కాకినాడ నగరపాలక కమిషనర్ భావన శనివారం తెల్లవారు జాము నుంచి కాకినాడలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ ఎలా జరుగుతుందనే విషయాన్ని పరిశీలించారు. నగరంలోని రామకృష్ణారావు పేట తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ భావన పరిశీలించారు. చెత్త సేకరణ, తరలింపు, వాహనాల పనితీరును గమనించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు. కెన్నల్స్ కనస్ట్రక్షన్స్‌ను పరిశీలించి, నాణ్యతపై ఆరా తీశారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ, బీహార్ రాష్ట్రాల ఎన్నికల బడ్జెట్

**– పవన్ కళ్యాణ్ వల్ల కాకినాడకు కెమికల్ హబ్‌గా ప్రకటిస్తారని కలలు కన్నాం అంత శూన్యంగా కనబడుతుంది**

**– ఈ బడ్జెట్ చూసి చంద్రబాబు పవన్ సిగ్గుపడాలి**

**– ఆదాయం పన్ను రాయితీ ఇచ్చినా పెరిగే ధరలతో మధ్యతరగతి జేబులు ఖాళీ అవుతాయి**

**– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రేపు జరిగే ఢిల్లీ త్వరలో జరిగే బీహార్ రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో నేడు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని సిపిఐ నేత తాటిపాక మధు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే దేశంలో వివిధ రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి లేక పట్టణాలకు వలసలు వెళుతున్నారని, కనీసం ఉపాధి హామీ చట్టానికి నిధులు సరిగ్గా కేటాయించ లేదన్నారు. ఈ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర జరుగుతుందని మధు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు మొండి చెయ్యి చూపించారని రాజధానికి నిధులు కానీ ప్రత్యేక హోదా ఊసే లేదన్నారు. వస్తు సేవల పన్ను, పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించలేదు, దీంతో సామాన్యుడికి పెను భారంగా మారుతుందన్నారు. మరొకసారి ఈ బడ్జెట్లో కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు ఫుల్ మీల్స్ పెట్టారంటూ మండిపడ్డారు.

## 47 మంది జిల్లా పరిషత్ విద్యార్థులకు ఎన్ సి సి పరీక్షలు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి జిల్లా పరిషత్ స్కూల్ నందు 47 మంది విద్యార్థులకు ఎన్‌సిసి పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం డి వి గోపాలకృష్ణ తెలిపారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు జరిగిన నేషనల్ కేడేట్స్ కార్ప్స్ ఆర్మీ వింగ్‌లో బాగంగా 2023-24 బ్యాచ్‌కి ప్రాక్టికల్‌కు 47 మందిలో జెడి24, జె డబ్యూ 23లో డ్రిల్ పరీక్షకు జె డి 21 మంది, జె డబ్ల్యూ 23 మంది హాజరైనట్లు హెచ్ఎండి వి గోపాల కృష్ణ తెలివారు.. సామర్థ్య పరీక్ష లెఫ్టినెంట్ ఎం అనిల్ కుమార్, జేశ్విర్ సింగ్ , గంగాధర్, ఎన్ఒసిహెచ్ శివకృష్ణలు నిర్వహించడం జరిగిందన్నారు.

## గొడౌన్లు తనిఖీ చేసిన హౌసింగ్ అధికారులు





పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పేదల ఇళ్ళ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు విలువైన సిమెంట్, స్టీలు గొడౌన్‌లను, ఇసుక స్టాక్ పాయింట్‌లను రాష్ట్ర హౌసింగ్ ఉన్నతాధికారులు, జిల్లా హౌసింగ్ పిడి ఎన్.వి.వి.సత్యనారాయణల ఆదేశాల మేరకు, పెద్దాపురం హౌసింగ్ ఇఇ కె.వి.ఆర్.గుప్తా సూచనల మేరకు పెద్దాపురం డివిజన్ పరిధిలోని పెద్దాపురం, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి, ప్రత్తిపాడు, శంఖవరం, తుని, తొండంగి, మండలాలలో గల హౌసింగ్ గొడౌన్‌లను డిఇలు, ఏఇలు తనిఖీ చేసి, స్టాక్‌ను పరిశీలించి ఉన్నతాధికారికి నివేదించడం జరిగింది.

ఈ తనిఖీలలో డిఇలు సువర్ణరాజు, వి.శ్రీనివాసరావు, వేణుగోపాల స్వామి, ఏఇలు అత్తిలి ప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు దుర్గా శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రామారావు



కాకినాడ,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన కాకినాడ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి.రామారావు శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సుదీర్ఘకాలం ఇండియన్ రెడ్ క్రాస్‌తో అనుబంధం కలిగి ఉండడంతో పాటు ఎనిమిది సంవత్సరాలు ఉమ్మడి తూర్పుగోదావరి, కాకినాడ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్‌గా వైడి రామారావు విశిష్ట సేవలు అందించారని, ఆయన రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీకి చైర్మన్‌గా ఎన్నిక కావడం కాకినాడ జిల్లాకు గర్వ కారణమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కాకినాడ రెడ్‌క్రాస్ సొసైటీని రాష్ట్రంలో ఉత్తమంగా తీర్చిదిద్దడంలో విశేషంగా కృషి చేశారని..ఇదే స్ఫూర్తితో రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీని కూడా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయనను ఘనంగా సత్కరించారు.

# నిర్మలమ్మ బడ్జెట్ అందరి బడ్జెట్

### - బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు యాళ్ల దొరబాబు



అల్లవరం, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వము శనివారం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌చే ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా ఉందని బిజెపి నాయకులు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ యాళ్ల దొరబాబు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతుల కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు పెంచడం, వ్యాపారం చేసే ఎస్సీ, ఎస్టీ మహిళలకు రెండు కోట్ల వరకు రుణాలు అందించడం, ఆదాయపు పన్ను పరిధిని 12 లక్షల వరకు పెంచడం, ఈ నిర్ణయం చిన్న, మధ్యతరగతి ఉద్యోగస్తులకు ఉపశమనాన్ని కలిగించే అంశం అన్నారు. క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధుల కోసం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే 36 రకాల ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని పూర్తిగా ఎత్తివేయడం, విద్యా రంగానికి సంబంధించి విద్యార్థుల కోసం 50 వేల పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడం, రానున్న 5 యేండ్లలో 75 వేల మెడికల్ సీట్లను పెంచడం, అదేవిధంగా స్థానికంగా 100 విమానాశ్రయాలను ఏర్పాటు చేయడం, అదేవిధంగా కార్మికులకు ప్రత్యేక హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు ఇవ్వడం, స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహకము లాంటి నిర్ణయాలు తీసుకోవడం శుభపరిణామం అన్నారు. ఈబడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది అని బిజెపి నాయకులు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ యాళ్ల దొరబాబు అన్నారు.

## చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు టౌన్ సర్వే రికార్డులు భద్రం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతిల ఆదేశాల మేరకు పురపాలక సంఘానికి సంబంధించి టౌన్ సర్వే రికార్డులు, రిజిష్టర్‌లు భద్రపరచడం జరిగిందని, టౌన్ సర్వేయర్ చిట్టాల నిరంజనరావు తెలిపారు. శనివారం ఆయన ఈ సందర్భంగా తెలుపుతూ గతంలో తహశీల్దార్ కార్యాలయం నుంచి ఒరిజినల్ రికార్డులను బ్లాక్ మ్యాప్స్ 80, టి.ఎస్.ఆర్. రికార్డులు 4, 1170 షీట్స్, వార్డు డి-స్కెచ్స్ 80 షీట్లు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పురపాలక సంఘానికి ఈ రికార్డులు పంపించారని, వీటిని మున్సిపల్ కమీషనర్ సూచనల మేరకు రికార్డులను భద్రపరచడం జరిగిందని, త్వరలో వీటిని కలర్ జెరాక్స్‌లు తీయించి, పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ సర్వే రికార్డులలో ఉంచడం జరుగుతుందని నిరంజనరావు తెలిపారు.

## సేవా మూర్తి వై.డి.ఆర్. - సత్తి రవిరెడ్డి



కాకినాడ,మేజర్‌న్యూస్ : రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ పూర్వ అధ్యక్షులు అయిన వై.డి. రామారావు రెడ్ క్రాస్ శాఖ ఆంధ్రప్రదేశ్ చైర్మన్‌గా ఎన్నికవ్వడం పట్ల క్లబ్బు పూర్వపు కోశాధికారి సత్తి రవిరెడ్డి హర్షాన్ని వ్యక్తం చేశారు. వై.డి. రామారావు స్వగృహానికి మిత్ర బృందంతో కలిసి వెళ్లి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రవి రెడ్డి మాట్లాడుతూ వై.డి.ఆర్. నిరంతరము సేవా కార్యక్రమాలు పట్లే ఆలోచన కొనసాగించే వ్యక్తిని కొనియాడారు. గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులుగా ఉన్న సమయంలో ఎవ్వరూ నిర్వహించని విధంగా మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి ఎంతోమందికి ఆరోగ్య రక్షణ కల్పించారని గుర్తు చేశారు. నిస్వార్థంగా సమాజానికి సేవలు అందించడమే వై.డి.ఆర్. ఆలోచన అని, కాకినాడ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పదవికి పూర్తి న్యాయం చేయడమే కాక ఎన్నో అవార్డులను గవర్నర్ చేతుల మీదుగా స్వీకరించాలని రవి రెడ్డి ప్రస్తావించారు.తమ క్లబ్ సభ్యులు రాష్ట్రస్థాయి రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం గర్వకారణంగా భావిస్తున్నామని ఆయన కొనియాడారు. వై.డి.ఆర్. సూపర్ బజార్ చైర్మన్‌గా ఉన్న సమయంలో చేపట్టిన సంస్కరణలో సహకార రంగానికి మార్గదర్శకంగానూ, తలమానికంగానూ నేటికీ కొనసాగడం గర్వించదగ్గ అంశంగా ఆయన ప్రస్తావించారు. వై.డి.ఆర్. ఏ పదవి చేపట్టిన దానికి గుర్తింపు తేవడమే కాక పేరు ప్రఖ్యాతలను ఆర్జించి పెట్టడం ఆయనలోని ప్రత్యేకత అని కొనియాడారు. వై.డి.ఆర్. ను సత్కరించిన వారిలో సిద్ధార్థనగర్ వాస్తవ్యులు మరియు మిత్రుల బృందం రొటేరియన్ టి.సుబ్రహ్మణ్యం, రంగారావు, శ్రీనివాస్, రాజ, ప్రసాద్, సత్యనారాయణ ఉన్నారు. ఈ సందర్భంగా వై.డి.ఆర్. మాట్లాడుతూ సమాజానికి సేవ చేసే భాగ్యం కల్పించిన భగవంతునికి మరియు మా పేరెంట్స్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. రెడ్ క్రాస్ సేవల ద్వారా చేసిన కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని కలిగించిందని చెప్పారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధిగ్రస్తులకు సకాలంలో రక్తాన్ని అందించడానికి సహకరించిన దాతలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుకుంటూ రెడ్ క్రాస్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థకు రాష్ట్ర కమిటీ చైర్మన్ అయినప్పటికీ ప్రజలందరి సహకారం అధికారుల భాగస్వామ్యంతో మరింతగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు.

## ది జగ్గంపేట లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మారిశెట్టి రాధాకృష్ణకు ఘన సన్మానం

**- శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



జగ్గంపేట, మేజర్ న్యూస్ : ది జగ్గంపేట లారీ ఓనర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మారిశెట్టి రాధాకృష్ణను జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షుడు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, పుష్కర ప్రాజెక్టు చైర్మన్ అడబాల భాస్కరరావు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబు, టిడిపి నాయకులు ఏలేటి బాబి, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, బుర్రి సత్తిబాబు, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు, వేములకొండ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై జాజుల శరభయ్య, గృహప్రవేశ వేడుకలు ఘనంగా ఏర్పాట్లు

**- ముఖ్య అతిథులుగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్**



గోకవరం , మేజర్ న్యూస్ : కామరాజుపేట గ్రామంలో శనివారం నాడు ఎన్నారై కామరాజుపేట గ్రామస్తులు జాజుల శరభయ్య, నూతన గృహప్రవేశ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, పాల్గొన్నారు. అనంతరం జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ కు,జాజుల శరభయ్య కుటుంబ సభ్యులు సాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని తుమ్మలపల్లి రమేష్ కు, అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, గ్రామ సర్పంచ్ అడపా వెంకట్రావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీది ప్రజారంజకమైన బడ్జెట్



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం 2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకమైన బడ్జెట్ గా భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు చార్టెడ్ అకౌంటెంట్ చిలుకూరి రామ్ కుమార్ భారతీయ జనతా పార్టీ మాజీ మీడియా ప్యానల్ లిస్ట్ దువ్వూరి సుబ్రహ్మణ్యం అభివర్ణించారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు మధ్య తరగతి ప్రజలకు, ఉద్యోగులకు ఎంతో ఊరట ఇచ్చే అంశం అని, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాలకు, ఉత్పత్తి ,ఉపాధి కల్పనకు, విద్యా వైద్య రంగాలకు బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం చేసిన కేటాయింపులు వృద్ధి రేటును మరింత పెంచగలరని వారన్నారు. ఎగుమతులు సంబంధించిన ఉత్పత్తులు సుమారు 40 శాతం స్మాల్ అండ్ మైక్రో ఎంటర్ప్రైజెస్ నుంచే వస్తున్నాయని వాటికి అధిక ప్రాధాన్యత, రాయితీలు ఇవ్వడం వల్ల వృద్ధి రేటు మరింత పెరిగే అవకాశం ఉందని గ్రామీణ చిన్న పట్టణాలలో పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించడం ద్వారా గ్రామీణ యువత ఉపాధి కోసం పట్టణాలకు వలసలు వెళ్లే అవసరం ఉండదని వారన్నారు.

## కూటమి ప్రభుత్వ హామీని అమలు కోరుతూ భవన నిర్మాణ కార్మికుల ధర్నా

**- సంక్షేమబోర్డు పథకాలు పునరుద్ధరించాలని డిమాండ్**

**- ఏప్రియల్ 1 నుండి సంక్షేమబోర్డు పథకాల అమలును ప్రభుత్వం పరిశీలిస్తోంది : కలక్టర్ షాన్ మోహన్**



కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల జిల్లా కమిటీ సభ్యులు కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని కలెక్టర్ షాన్ మోహన్‌కి అందించగా ఏప్రిల్ ఒకటి నుండి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలును ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారని తెలియజేసారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, కార్యనిర్వహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దేగల సత్యనారాయణ, కార్పెంటర్ సంఘం జిల్లా నాయకులు వీరబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు 2019 నుండి సంక్షేమ పథకాలు నిలుపుదల చేసి తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించి భవన నిర్మాణ కార్మికులతో ఓట్లెయించుకున్న కూటమి నాయకులు పవన్ కళ్యాణ్, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి 8 నెలలు పూర్తిగావస్తున్నా కూటమి మేనిఫెస్టో హామీ మేరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించలేదని విమర్శించారు. ప్రభుత్వ ఖజానా నుండి ఒక్క రూపాయి కూడా కార్మికులకు చెల్లించాల్సిన అవసరం లేదని, 10 లక్షలు నిర్మాణ వ్యయం దాటిన భవనాల నుండి, ప్రాజెక్టుల నుండి ఒక శాతం లేబర్ సెస్ పేరుతో వసూలు చేసిన రెండు వేల కోట్ల రూపాయలు సంక్షేమ బోర్డులో మూలుగుతున్నాయని పేర్కొన్నారు. మరోపక్క నిత్యం ప్రమాదాలలో మరియు అనారోగ్యాలతో చనిపోతున్న భవన నిర్మాణ కార్మికుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని, సంక్షేమ బోర్డులో మూలుగుతున్న నిధుల నుండి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఎనిమిది నెలల్లో ఒక్కరోజు కూడా సమయం లేకపోయిందా అని కూటమి నాయకులను ప్రశ్నించారు. తక్షణం సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించి, కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లైముల పరిహారాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ సలహాదారు కరణం విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, ప్రకృతి ఈశ్వరరావు, పప్పుల వీరబాబు, ఎం.సత్తిబాబు, నక్కా రాజారావు, గరగ సుబ్రమణ్యం, బేవర బంగారయ్య, షేక్ వలీబాబా, జి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉపఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు కోరారు. శనివారం స్థానిక కలెక్టరేట్ కోర్టు హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసిందన్నారు. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. అదే రోజునుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఈ నెల 11వ తారీఖున నామినేషన్లు పరిశీలన ఉంటుందని, 13వ తారీఖున నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 27న పోలింగ్, పోలింగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా మాత్రమే నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి కాగా ఎఆర్‌వో లుగా ఆయా జిల్లాల డీఆర్వోఓ వ్యవహరిస్తారని తెలిపారు. ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాలో 3,15,261మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 1,83,734 మంది, స్త్రీలు 1,31,507 మంది ఉన్నారని, 20 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని ఆయనకు తెలిపా.రు ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలలో 440 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజ జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని 4664 మంది ఓటర్లు ఉన్నారని, తూర్పుగోదావరి జిల్లాలో20 పోలింగ్ కేంద్రాలు 64,441 మంది ఓటర్లు , ఏలూరు జిల్లాలో 62 పోలింగ్ కేంద్రాలు 43692 మంది ఓటర్లు , కాకినాడ జిల్లాలో 96 పోలింగ్ కేంద్రాలు 70343 మంది ఓటర్లు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 95 పోలింగ్ కేంద్రాలు 64,327 మంది ఓటర్లు, పశ్చిమగోదావరి జిల్లాలో 93 పోలింగ్ కేంద్రాలు 69,884 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ఈనెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఏలూరు కలెక్టర్ కార్యాలయంలోని క ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నుండి కె.కృష్ణ మోహన్, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి ఎస్.అప్పారావు, భారతీయ జనతా పార్టీ నుండి సిహెచ్ రమేష్ బాబు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా నుండి పి.వీరబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి బి.జయ ప్రకాష్, తెలుగుదేశం పార్టీ నుండి జి.సాయిబాబా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఆర్.వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నుండి అడబాల వీర వెంకట సత్యనారాయణ, ఎన్నికల సెక్షన్ సూపరిన్డెంట్ జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,69,840/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.81,119/-లు, కేశఖండన ద్వారా రూ.6,720/-, తులాభారం ద్వారా రూ.500/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.31,230/- మొత్తం రూ.3,89,409/-లు స్వామిఎ ారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని వేదపండితులు పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కొవ్వూరు నుండి మహా కుంభమేళా యాత్ర స్పెషల్ బస్సులు ప్రారంభం



కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు నుండి మహా కుంభమేళా యాత్ర స్పెషల్ బస్సులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. శనివారం కొవ్వూరు ఆర్టీసీ డిపో నుండి ఉత్తర ప్రదేశ్ లోని మహా కుంభమేళాకు బయలుదేరుతున్న 2 యాత్ర బస్సులను ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికులు మహా కుంభమేళా యాత్రను విజయవంతంగా జరుపుకోవాలని, యాత్రికులకు పండ్లు అల్పాహారాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహా కుంభమేళాకు వెళుతున్న బస్సులలో ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం సదుపాయాలు కల్పిస్తూ మరియు ప్రయాణికులు అనారోగ్య బారిన పడితే వారికి మెడికల్ కిట్ బస్సులు సౌకర్యంగా ఉందని ఆర్టీసీ డిపో మేనేజర్ వైవివిఎన్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, మద్దిపట్ల శివరామకృష్ణ, పెనుమాక జయరాజు, భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, తాడిమల్ల విజయ వాణి, బోడపాటి ముత్యాలరావు, పిల్లలమర్రి మురళీకృష్ణ, పెరుగు పోతురాజు, జనసేన కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ టీవీ. రామారావు, ఎన్డీఏ కూటమి నాయకులు యాత్రికులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరిలో 6315 మందికి పింఛన్లు పంపిణీ

**- ఎంపీడీవో యాదగిరేశ్వరరావు**



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి నెలకు చెందిన6315 మందికిఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లక్రింద రూ 2.59 కోట్లుపంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో యాదగిరేశ్వరరావు తెలపారు. శనివారం మండలంలోని శరభవరం,కింద్ర గ్రామాలలో సచివాలయ సిబ్బంది అందజేస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రతి లబ్దిదారుని ఇంటికి వెళ్లి పింఛన్లు అందచేయాలన్నారు.పింఛన్ల పంపిణీలో జాప్యం వహిస్తే సహించేది లేదన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
ఆదివారం,
2 ఫిబ్రవరి 2025





# పోలీస్ కానిస్టేబుల్ నిజాయితీ

**– 8 లక్షల రూపాయల బ్యాగ్ తిరిగి అప్పగింత**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మెయిన్ రోడ్ లోని బబ్లీ మెన్స్ వేర్ బట్టల షాప్ లో మధ్యాహ్నం 1-20 నిమిషాల ప్రాంతంలో కాకినాడ 3వ ఏపిఎస్పి బెటాలియన్కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ తోట సూరిబాబు, బట్టలు కొనుగోలు చేసినారు. ఆ బట్టలు షాప్ ఓనర్ అతని బట్టల కవర్లతో పాటు పొరపాటు గా బట్టలు కవర్లలో ఉన్న షాప్ కు చెందిన 8 లక్షల రూపాయల క్యాష్ తో ఉన్న కవరును తోట సూరిబాబుకు ఇచ్చినారు. ఈ విషయం తెలుసుకున్న షాపు ఓనరు జగ్గంపేట పోలీసులను సమాచారం అందించగా, వెంటనే స్పందించిన జగ్గంపేట సీఐ వై .ఆర్. కె . శ్రీనివాస్ ఆ బ్యాగ్ తీసుకువెళ్లిన తోట సూరిబాబుగా గుర్తించి, అతనికి సమాచారం అందించారు. తోట సూరిబాబు తన వద్ద ఉన్న 8 లక్షల రూపాయల బ్యాగ్ ను గుర్తించి, వెంటనే జగ్గంపేట పోలీసులకు వశ పరిచినారు. నిజాయితీగా నగదును తిరిగి అప్పగించిన పిసి సూరిబాబును జగ్గంపేట సిఐ వైఆర్కె శ్రీనివాస్ అభినందించారు. జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్., జగ్గంపేట ఎస్ఐ రఘునందన్, సిఐ రైటర్ కృపా చురుకుగా వ్యవహరించి తన నగదును తిరిగి అప్పగించినందుకు షాపు ఓనర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళాలు



ఆత్రేయపురం మేజర్ న్యూస్ ప్రసిద్ధపుణ్యక్షేత్రం ర్యాలి జగన్మోహిని కేశవస్వామి నిత్యాన్నదాన పథకానికి శనివారం రూ.10,116లు హైదరాబాద్ కు చెందిన బి.ప్రసాద్, బెల్లం దంపతులు విరాళంగా అందించారు. వీరికి పండితులు శ్రీ స్వామివారి చరిత్ర గురించి వివరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# కేంద్ర బడ్జెట్ పై కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ హర్షం

**– బడ్జెట్‌లో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట**

**– కేంద్రపద్దులో ఏపీకి ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరం, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**– అన్ని వర్గాలకు సమన్యాయం చేసే 'డ్రీమ్ బడ్జెట్' ఇది**

**జగ్గంపేట,మేజర్న్యూస్ :** వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్..అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందని కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్అన్నారు. శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లోఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తూ పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత ఇన్ కమ్ టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని, మధ్య తరగతివర్గానికి ఇదిఎంతో ఉపయోగపడు తుందన్నారు.చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ కేటాయింపును 5 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు నిధులను పెంచిన కేంద్ర ప్రభుత్వం, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో



మరో అడుగు ముందుకేసిందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ గారికి, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ గారికి ధన్యవాదములు.

-ఆంధ్రప్రదేశ్కు ప్రాధాన్యత..కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడంపై కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు సహా.. లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు, ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు సహా ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయించడం సంతోషకర విషయమన్నారు.అలాగే వికసిత్ భారత్ లక్ష్యాల్లో భాగంగా న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని, తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్‌లో చేయూతనివ్వడం గొప్ప విషయమన్నారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తూ.. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించడం ద్వారా స్వావలంబన సాధించే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని, సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పడం విద్యకు కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతనిస్తుందో అర్థం అవుతోందన్నారు.

## మెగా జాబ్ మేళాలో 300 మంది ఎంపిక





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యువతీయువకులు అందివచ్చిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీసు అధికారి డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలు మేరకు రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్ నేతృత్వంలో శనివారం రంపచోడవరం పోలీస్ స్టేషన్ వద్ద ప్రేరణ మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ×అఅశీజంశీబతీఎవ ావతీజఱఎవంా్ఙ. ాూం సహకారంతో నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు టాటా ఎలక్ట్రానిక్స్‌లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడుతున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రైవేట్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడరం సబ్ డివిజన్ పరిధిలోని ఏజెన్సీ ఏడు మండలాల నుంచి సుమారు 387 మంది యువతీ యువకులు హాజరయ్యారు. వారిలో 300 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవడం జరిగిందన్నారు. సెలెక్టెడ్ లిస్టు రెండు రోజుల్లో విడుదల చేస్తారని ఆయన తెలిపారు. అలాగే ఎంపికైన అభ్యర్థులను 10, 15 రోజుల్లో ఉద్యోగాల్లోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరి ఉన్నతస్థాయి చేరుకోవాలని డిఎస్పీ విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ ప్రాంతం నుండి ఎంపికైన యువకులు ఉద్యోగాలకు వెళ్లకుండా కొంతమంది ఉండిపోవడం చేశారని ఆ విధంగా ఈసారి చేయొదని డి.ఎస్.పి సూచించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సిఐ రవికుమార్, ఎస్సైలు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం





**ఆత్రేయపురం, మేజర్న్యూస్ :** కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ నిండాయి. ఆలయ ప్రాంగణమంతా భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. బయట నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం రూ.36 లక్షలు ఆదాయం సమకూరింది. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, ఎస్సై ఎస్ రాము,ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఫిబ్రవరి 9న మధుశ్రీ కథా గౌరవ సభ

**– నామిని సుబ్రహ్మణ్యం నాయుడు,**
**వాడ్రేవు వీరలక్ష్మీ దేవి, కాళ్ళకూరి శ్కైలజకు కథా గౌరవ సత్కారం**

**కాజులూరు, మేజర్ న్యూస్ :** మధునాపంతుల వేంకటేశ్వర్లు (మధుశ్రీ) కథా గౌరవ సభ ఫిబ్రవరి 9వతేదీ ఆదివారం ఉదయం గం.10.00 పల్లిపాలెం గ్రామం నిర్వహిస్తున్నట్లు మధునాపంతుల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కిరణ్ మధునాపంతుల తెలియజేశారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలంలోని పల్లిపాలెంలోని మధునాపంతుల కామరాజు సాంస్కృతిక ప్రాంగణంలో ఏటా జరుపుతున్న కథా గౌరవ సభలో కథా రచనలో విశేష కృషి చేసిన సాహితీవేత్తలకు తమ తండ్రి, కథకుడు మధుశ్రీ పేరిట ఏర్పాటు చేసిన కథా గౌరవ సత్కారాన్ని చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఏడాది ప్రముఖ రచయిత నామిని సుబ్రహ్మణ్యం నాయుడు (తిరుపతి), ప్రఖ్యాత రచయిత్రి డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మీ దేవి (విజయవాడ), ప్రఖ్యాత రచయిత్రి డాక్టర్ కాళ్ళకూరి శ్కైలజ కథా గౌరవ పురస్కారాలను ఈ సమావేశంలో స్వీకరిం చనున్నారని నిర్వాహకులు చెప్పారు.

ఆంధ్రీ కుటీరం సంచాలకుడు మధునా పంతుల సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఫౌండేషన్ కార్యదర్శి ఎం.వి. చలపతి స్వాగతం పలుకుతారు. పురస్కార స్వీకర్తల పరిచయ కర్తలుగా బీకేఎస్ రాజా (హైదరా బాద్), వసుధారాణి (విజయవాడ), డాక్టరు కె.రామచంద్రారెడ్డి (హైదరాబాద్) వ్యవహరిస్తారు. సాహిత్యాభిమానులు ఈ కార్యక్ర మానికి విచ్చేసి జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. వివరాలకు 9704186544 నంబరుకు సంప్రదించవచ్చు.

## ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఎన్‌కౌంటర్

**– 8 మంది మావోయిస్టు మృతి – ఆయుధాలు స్వాధీనం**





**చింతూరు, మేజర్ న్యూస్ :** ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తొడ్కాల్ అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు ఎదురు కాల్పులు జరిగాయి. ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే 202 కోబ్రా, ఎస్‌టిఎఫ్, డిఆర్‌జి, 222 సిఆర్పిఎఫ్ భద్రతా దళాలు శుక్రవారం నుండి తొడ్కా అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని పక్కా సమాచారంతో గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం భద్రతా దళాలకు మావోయిస్టులకు ఎదురు కాల్పులు జరిగి ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. కాగా గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు సమాచారం. మృతి చెందిన మావోయిస్టుల వద్ద ఉన్న ఇన్సాస్ రైఫిల్స్, బిజియల్ లాంచర్లు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను జిల్లా కేంద్రానికి తరలించారు.

# ఫిబ్రవరి 1వ తేదీన సజావుగా పెన్షన్ పంపిణీ

**– ఉదయం 11 గంటలకు 85 శాతం పూర్తి**

**– 2,36,331 మంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద రూ.102 కోట్ల 14 లక్షల 40 వేలు మేర పంపిణీ కి ఏర్పాట్లు**

**– మధ్యాహ్నం వరకు 90 శాతం పంపిణీ –కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్న్యూస్ :**జిల్లాలో సజావుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, మధ్యాహ్నం వరకు 90 శాతం మందికి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ అధికారులు అందచేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియచేసారు. శనివారం ఉదయం స్థానిక రాజమహేంద్రవరం బొమ్మూరు గ్రామ పంచాయతీ పరిధిలో పెన్షన్ లబ్ధిదారులకు కలెక్టర్ పింఛన్లు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పీ ప్రశాంతి మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లా 2,36,331 మంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద రూ.102 కోట్ల 14 లక్షల 40 వేలు మేర పంపిణి చెయ్యడానికి ఏర్పాట్లు చెయ్యడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 2,36,331 మందికి 17 కేటగిరిలలో రూ .102,14,40,000 సంబంధించిన మధ్యాహ్నం వరకు 2,12,647 మంది లబ్ధిదారులకు పెన్షన్ పంపిణి చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్‌కృష్ణ నాయక్, డిఆర్డిఏ పీడీ ఎన్ వి వి ఎస్ మూర్తి, రూరల్ స్పెషల్ ఆఫీసర్ కే ఎన్ జ్యోతి, ఎంపీడీవో డి శ్రీనివాస రావు లబ్ధిదారులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ శివకేశవ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

## వాల్ పోస్టర్ ఆవిష్కరించిన టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక రావులమ్మ నగర్ లోని జ్యోతుల నవీన్ ఇంటి వద్ద ఇర్రిపాక గ్రామంలోని ఏలేరు నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివ కేశవుల ఆలయం వద్ద ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ శివ కేశవ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వాల్ పోస్టర్ ఆవిష్కరించిన టీటీడీ బోర్డు నెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే నెలలోనిర్వహించిన కోటి పార్థేవ శివలింగాల మహా రుద్రాభిషేకం నిర్వహించి ఏలేరు నది లో నిక్షిప్తం చేసిన ప్రదేశంలో శ్రీశ్రీశ్రీ శివకేశవల ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి ఆ స్వామి వారులను దర్శించుకుని తరిస్తారని అన్నారు. ముఖ్యంగా ప్రాచీన ఇతిహాసాలలో శివుడు కేశవుడు ఒకే స్థలంలో ఉండి భక్తులను ఆశీర్వదిస్తే ఆ ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని ప్రగాఢ నమ్మకంతో భక్తులు విశ్వసిస్తారని ఈ ప్రాంతంలో శివ కేశవులను ప్రతిష్టిస్తున్నామని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్నమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, అడపా భరత్ కుమార్, భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, వేములకొండ జోగారావు, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ క్లబ్ హ్యుమానిటి కాకినాడ చార్టర్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం





కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ టౌన్ హాల్లో గల కాన్ఫిరెన్స్ హాల్లో వాసవీ క్లబ్ కాకినాడ వారియర్స్ వాసవీ క్లబ్ హ్యుమానిటి కాకినాడ చార్టర్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ కృష్ణమోహన్ అద్యక్షత వహించగా వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ సెక్రటరీ బోడా సాయిసూర్యప్రకాష్ ముఖ్యఅతిథిగాను క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు విశిష్ట అతిథిగాను, వ్యాపారవేత్త గ్రంధి బాబీ, కంతేటి కాశీ లు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. తొలుత అతిథులు వాసవీ మాత చిత్రపటానికి పుష్పాంజలిని ఘటించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. తొలుత వాసవీ క్లబ్ కాకినాడ వారియర్స్ ప్రెసిడెంట్ గుల్లపూడి తేజా, సెక్రటరీ పలుకూరి ధనరాజు గుప్తా, ట్రెజరర్ ములుకూరి శ్రీనివాస్, వాసవీ క్లబ్ హ్యుమానిటి కాకినాడ ప్రెసిడెంట్ మన్యం దుర్గా సుభద్ర, సెక్రటరీ నాళ్ళం సూర్యప్రభ, ట్రెజరర్ మండవిల్లి మౌనిక ఇతర సభ్యులతో అతిథులు సూర్యప్రకాష్, బంగార్రాజు, నాళ్ళం అండాళ్, ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వాసవీ క్లబ్ సభ్యులకు అతిథులు పిన్లు బహుకరించి సాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ బంగార్రాజు మాట్లాడుతూ వాసవీ క్లబ్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన వారంత సమాజంలో వాసవీ క్లబ్‌కు మంచి గుర్తింపును తీసుకువచ్చే విధంగా కృషి చేయాలన్నారు. గ్రంధి బాబ్జీ మాట్లాడుతూ మంచి మనస్సుగల వారంత నూతన కార్యవర్గంలో ఉన్నారు కాబట్టి సమాజంలో ప్రజలకు మంచి చేసే విధంగా పని చేయాలన్నారు. కంతేటి కాశీ మాట్లాడుతూ నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెద్ది రత్నజీ వెలగ వెంకట నగేష్, కూసుమంచి పాపారావు, సుబాష్, సతీష్ కుమార్, వెంకట సత్యనారాయణబాబు, కటకం రత్నకుమారి, వాసవీ క్లబ్ సర్పవరం ప్రెసిడెంట్ ఆంజనేయులు, సెక్రటరీ కొడూరి సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ మాటూరి ఇందు, నగర ప్రముఖులు పాబోలు పున్నయ్య, సామా రమేష్, వాసవీ క్లబ్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## స్టేజ్ డయాస్, కిచెన్ రూమ్‌ల ఏర్పాటు అభినందనీయం



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు విలుగా 5 లక్షల రూపాయల నిధులతో స్టేజ్ డయాస్ కిచెన్ రూమ్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయం అని జిల్లా క్రికెట్ అసోసియేసన్ మాజీ సెక్రటరీ బాపిరాజు పేర్కొన్నారు. కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్‌లో గల జిల్లా క్రీడా మైదానంలో హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయలతో నూనంగా నిర్మించిన కిచెన్ రూమ్, స్టేజ్ డయాస్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హరీష్ చారిటబుల్ ఆర్గనేజేషన్ చైర్మన్ తలాటం హరీష్ అద్యక్షత వహించగా రంగమణి కొందుకూరి ముఖ్యఅతిథిగా పాల్గొని కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కత్తిరించి కిచెన్ రూమ్ ను ప్రారంబించగా, ప్రముఖ వ్యాపారవేత్త కోటయ్య స్వీట్స్ అధినేత రామ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి స్టేజ్ డయాస్ ను ప్రారంభించారు. హరీష్ కొబ్బరి కాయ కొట్టి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ నేడు సమాజంలో ఆరాటంగా పుట్టినరోజు వేడుకలు జరుపు కోవటం ఫ్యాషన్ అయిపోంది. అందుకు భిన్నంగా తలాటం హరీష్ తన జన్మదినం సందర్భంగా సమాజాని కీ ఉపయోగపడాలనే ఉద్దేశ్యంలో 5 లక్షల రూపాయలతో క్రీడా మైదానంలో స్టేజ్ డయాస్ కిచెన్ రూమ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. తలాటం హరీష్ మాట్లాడుతూ జిల్లా క్రీడా మైదానంలో స్టేజ్ డయాస్ కిచెన్ రూమ్‌లు లేక క్రీడా సంఘాలు నిర్వహకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని డి.ఎస్.డి.ఒ శ్రీనివాసకుమార్ తనకు తెలియజేయగా తన జన్మదినం సందర్భంగా 5 లక్షల రూపాయలతో స్టేజ్ డయాస్, కిచెన్ రూమ్‌ను నిర్మించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో పి.ఆర్. కాలేజ్ గ్రౌండ్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పంపన స్వామి, హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ సభ్యులు పిడక శేషు, క్రికెట్ క్రీడాకారులు చార్లె, సతీష్, శేఖర్, కృష్ణవేణి, రాజు తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంకు ఎదుట సైబర్ నేరాల అవగాహన నాటిక



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట 'సైబర్ నేరాల అవగాహన నాటక ప్రదర్శన' నిర్వహించబడింది. ప్రజలకు ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లిబ్యాంకు చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాల పెరుగుతున్న ప్రమాదాన్ని, వ్యక్తిగత మరియు ఆర్థిక భద్రతను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ముఖ్యంగా, సైబర్ ఫ్రాడ్ బాధితులు 1930 హెల్ప్‌లైన్ నంబర్‌ను వెంటనే సంప్రదించాలన్న విషయాన్ని వివరించారు. ఈ నంబర్ ద్వారా త్వరిత చర్యలు తీసుకుని మోసపోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంది అని తెలిపారు. ప్రదర్శనలో నాటక రూపంలో రియల్ లైఫ్ సైబర్ మోసాల ఘటనలను ప్రదర్శించడంతోపాటు, బ్యాంక్ ఖాతాదారులు మరియు సాధారణ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన విధానాలను వివరించారు. బ్యాంకు సిబ్బంది, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా, సైబర్ భద్రతపై ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మరియు మెసేజ్‌లను నమ్మకూడదని శ్రీనివాస్ హితవు పలికారు. ఈ రకమైన అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత నిర్వహించబడతాయి అని తెలిపారు.

## చున్నీతో నులిమి హత్య

**– ఆత్మహత్యగా చిత్రీకరణ**

**– పోస్టుమార్టం నివేదికతో నిజాలు వెలుగులోకి**



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** ఇటీవల కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం యు.కొత్తపల్లి మండలం మూలపేటకు చెందిన తన కుమార్తె గింజల బాలను ఆమె భర్త అత్తింటి వారు హత్య చేశారని ఆరోపిస్తూ మృతురాలు తల్లి గింజల లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసారు.అప్పటికే అత్తింటి వారు బాల మృతదేహాన్ని పూడ్చి వేశారు. ఈ సంఘటన 10 రోజుల క్రితం జరిగింది. ఈ నేపథ్యంలో ఎనిమిది రోజుల క్రితం యు.కొత్తపల్లి పోలీసులు పూడ్చివేసిన మృతదేహాన్ని వెలికి తీసి రీపోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. మృత దేహానికి రీపోస్టుమార్టం చేసిన అనంతరం వారం తర్వాత యు.కొత్తపల్లి స్టేషన్లో పిఠాపురం సిఐ శ్రీనివాస్, యు.కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఠాపురం సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, భార్యని భర్త హత్య చేశాడని, ఇటీవల కప్పిపెట్టిన శవాన్ని తీసి పోస్టుమార్టంలో తేలిందని తెలియజేశారు. భర్త భార్యని చున్నీతో నులిమి నులిమి చంపేసి ఆ విషయాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించాడని అన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఈ వివరాలన్నీ తెలిసాయని చెప్పారు. నింది తుడైన ప్రసాద్‌ని రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. సిఐ వెంట కొత్తపల్లి ఎస్సై వెంకటేష్, తోటి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రజకుల బల్లల పండుగ



**రావులపాలెం,మేజర్ న్యూస్ :** రావులపాలెం గ్రామంలో పంచాయతీ వెనుక గల రజకుల పేట లో శ్రీ భక్తాంజనేయ రజక సంఘం ఆధ్వర్యంలో రజకుల బల్లల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. వారి కులదైవమైన విఘ్నేశ్వరుడు, ఈశ్వరుడు విగ్రహాలను హంస వాహనంపై ఉంచి మేళతాళాలు, బాజా భజంత్రీలు, తీన్మార్ డబ్బులు, శక్తివ్యాసాలతో గ్రామోత్సవం నిర్వహించి సాయంత్రం కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ పెద్దలు, యువకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.